## పదవ తరగతిలో 100 శాతం
# ఉత్తీర్ణత సాధించాలి:కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** గట్టు మండలంలో పదవతరగతి 100 శాతం ఉత్తీర్ణత శాతం పెంచేందుకు హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్ అన్నారు. మంగళవారం గట్టు ఎంపీడీవో కార్యాలయంలో గట్టు మండలంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపిహెచ్ఎస్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది పదవతరగతి ఫలితాలు కన్నా ఈ సారి గణనీయంగా 95.5 ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. జిల్లాలోనే కాక దేశంలోనే అక్షరాస్యతలు తక్కువగా ఉన్న గట్టు మండలాన్ని అక్షరాస్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు ఆధ్వర్యంలో గ్రామాలకు వెళ్లి పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి వచ్చే 18 రోజులలో తప్పక పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. వచ్చే నెల 18న పరీక్షలు ఉన్నందున ఇప్పటినుండే వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. వచ్చే మే మాసం నుండి బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యపై ఆసక్తి కలిగేలా చేస్తామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించడం జరిగిందని డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యుడైస్‌ద్వారా ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులు హాజరు చూస్తామన్నారు. ప్రతిఒక్కరు పరీక్ష రాసేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని చాగదోన మాచర్ల ఇందువాసి బోయలగూడెం ఆలూరు జడ్పీహైస్కూల్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పరీక్షలు రాయించాలన్నారు. వచ్చే విద్య సంవత్సరం నుండి గ్రామాలలో ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఇంచార్జి ఇందిర, ప్రత్యేక అధికారి ప్రియాంక, తాసిల్దార్ సరితారాణి, ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈఓ కొండారెడ్డి, పాఠశాలల హెడ్‌మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

## మారుమూల తండాల లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తా...

- వచ్చే జయంతి ఉత్సవాలకు బంజార భవన స్థల కేటాయింపునకు కృషి...
- నా రాజకీయ ప్రస్థానం లంబాడీ తండా నుంచి ప్రారంభం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన తండాల్లోని లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని సాయిగార్డెన్‌లో అధికారికంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీ గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని ఆయన అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గిరిజనుల అభివృద్ధి కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు రూ.1 కోటి నుంచి రూ.2కోట్లకు పెంచిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వచ్చే సంవత్సరం నాటికి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బంజార భవన నిర్మాణానికి స్థల కేటాయింపునకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని మారుమూల లంబాడీ, గిరిజనుల అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని, తన రాజకీయ ప్రస్థానం గిరిజన తండాల నుంచే ప్రారంభమైందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బంజార లంబాడీ గిరిజనుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు మన్యనాయక్, ఉత్సవ కమిటీ నాయకులు గోపాల్‌నాయక్, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు రాముడునాయక్, రాంజీనాయక్, రాంచందర్‌నాయక్, నియోజకవర్గంలోని 5 మండలాల గిరిజన నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


గిరిజన సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

## ఓటరు జాబితాపై సమగ్ర విచారణ జరపాలి : కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తులు సమగ్ర విచారణ జరిపి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, (తహసిల్దార్‌లు)తో నిర్వహించిన ఓటరునమోదు, మార్పులు, చేర్పులకు వచ్చిన దరఖాస్తులు ఫారం6,7,8పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు పరిష్కారం చేసి అప్‌లోడ్ చేయా లని సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్‌లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

# జోరుగా రేషన్ బియ్యం దందా..!


జిల్లాలో ఓ రైస్‌మిల్లు వద్ద పట్టుబడిన రేషన్ బియ్యం ( ఫైల్)

**.. పేదవాడికి మూడు పూటల కడుపునింపేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా బియ్యంను పంపిణి చేస్తున్నారు. దొడ్డు బియ్యం పంపిణి అవుతున్న నేపథ్యంలో చాలా మంది ప్రజలు రేషన్ కార్డుల ద్వారా లబ్దిపొందిన బియ్యంను దళారులు నేరుగా ఇండ్లల వద్దకు బియ్యంకు బదులు జోన్నల రూపంలో లేదా కిలోకు 10 చొప్పున బియ్యంను తీసుకుని పోతున్నారు. నిత్యం జరుగుతున్న ఈ రేషన్ దందాను అరికట్టే అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ?**



- . దళారుల చేతిలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ ... ?
- . నేరుగా ఆటోల ద్వారా ఇండ్ల వద్దకే వచ్చి రేషన్ బియ్యంను కొనుగోలు ?
- . నిత్యం జరుగుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు ?

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పేదవాడి ఆకలిమంటతో కడుపు మార్చుకుని ఉండకూడదన్న లక్ష్యంతో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యంను పంపిణి చేస్తున్నారు. సన్నబియ్యం వచ్చినన్ని రోజులు ప్రజలు ఎక్కడ విక్రయించలేదు. దొడ్డు బియ్యం పంపిణి కావడం వల్ల తినేదానికంటే నిల్వ చేసి ఎక్కువ ధరలకు అమ్ముకునేవారి సంఖ్య విపరీతంగా పెరగడంతో దళారులు కొత్త అవతారాన్ని ఎత్తారు. ఈ బియ్యం సేకరణకు పట్టణ,గ్రామీణప్రాంతాల్లో ప్రత్యేక టీంలా తయారు అయ్యి ప్రజల నుండి బియ్యంను సేకరిస్తున్నారు. వాటిని పెద్ద మొత్తంలో సేకరించి పలువురు వ్యాపారులు రైస్‌మిల్లులకు, పౌల్ట్రీ ఫామ్‌లకు, ఇతర పరిశ్రమలకు సరఫరా చేయడం లేదంటే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం చేస్తున్నారని తెలుస్తోంది. కొనుగోలు చేసిన బియ్యాన్ని కొందరు మిల్లుల యజమానులు సీఎంఆర్‌గా తరలిస్తున్నారన్న ఆరోపణలు సైతం సైతం బహిరంగగా వినిపిస్తున్నాయి. దాడులు జరిగిన సమయంలో చిన్నపాటి కేసులను నమోదు చేసి పట్టుకున్న బియ్యం మొత్తం పౌరసరఫరా గోదాంలోకి తక్కువ మొత్తంలో ఉంటే సమీపంలోని రేషన్‌దుకాణాలకు అప్పగించి ప్రజలకు పంపిణి చేస్తున్నారు. రేషన్‌బియ్యంతో పట్టుబడిన వాహనాలను కోర్టుకు అప్పగిస్తారు. అత్యవసర సరుకుల చట్టం 1955 ప్రకారంగా వారిపై కేసులను నమోదు చేస్తారు. చిన్నపాటి శిక్షలు ఉండటంతో రేషన్ బియ్యం దందాకు అడ్డుకట్టపడటం లేదని దీంతో కొన్ని రోజులుగా మాములుగా ఉండి తిరిగి మళ్లీ అదే దందాలోకి వస్తున్నారన్న విమర్శలు చాలానే ఉన్నాయి.

**నేరుగా ఆటోల ద్వారా ఇండ్ల వద్దకే వచ్చి రేషన్ బియ్యంను కొనుగోలు ....**

గతంలో రేషన్ బియ్యం దందా అనేది గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా జరిగేది. ఈ దందా ఇప్పుడు బహిరంగగానే కొనసాగుతుందనే వాదనలు బహిరంగగానే వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కొంతమంది బియ్యం వ్యాపారులు దుకాణ సముదాయాల నిర్వాహకులం, మిల్లర్లు, ఆటోల్లో వేయిటింగ్ మిషన్లు తీసు కుని నేరుగా లబ్దిదారుల ఇండ్ల వద్దకే వస్తూ కొనుగోలు చేస్తు న్నారు. ఒకరిని చూసి ఒకరు ఇలా బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటుడడంతోపీడిఎస్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా జరుగుతోంది. రవాణా చేసే వాహనాలకు అడ్వాన్స్ మొత్తం ఇచ్చి రేషన్ బియ్యం తెప్పిస్తున్నారంటే దందా ఎంత పకడ్బందీగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. బియ్యం తరలింపునకు ఉపయోగించే వాహనాలను తమ పేరుపై లేకుండా వ్యాపారులు జాగ్రత్త పడుతున్నారు. బియ్యం కొనుగోలు చేస్తున్న వ్యాపారులు మూడుసార్లు పట్టుబడితే వారిపై పీడియాక్ట్ నమోదు చేయాలి దీంతో పట్టుబడిన సమయంలో వారి పేర్లు లేకుండా జాగ్రత్త పడుతుండడంతో మధ్యవర్తుల మీద కేసులు నమోదైన మళ్లీ అదే దందా సాగించడమే లేదంటే వారి ప్రతినిథులను ఈ వ్యాపారంలో దింపి వెనుక నుండి నడిపించడం లాంటివి చేస్తున్నారని బహిరంగగా విమర్శలు చాలానే ఉన్నాయి. పేదలకు అందించిన బియ్యాన్ని అక్రమంగా రైస్‌మిల్లు లకు పంపి రీ సైకిలింగ్ చేయడం లేదంటే ఇతర ప్రాంతాలకు తరలించడం చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**రూ.10 కొనుగోలు ఎక్కువధరకు విక్రయాలు ...**

రేషన్ దుకాణాల్లో ఇస్తున్న బియ్యాన్ని ప్రజల దగ్గర రేషన్ బియ్యం దళారులు రూ 10 లాగా కొనుగోలు చేసి అదే బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర ప్రాంతాలకు , కొన్ని రైస్ మిల్లులకు సరఫరా చేస్తున్నారని, అక్కడ పాలిష్ నిర్వహించి తిరిగి బహిరంగ మార్కెట్‌లోకి ఎక్కువ ధరకు విక్రయాలు అవుతు న్నాయని విమర్శలు ఉన్నాయి. ఇంత తతంగం బహిరంగ మార్కెట్‌లో జరుగుతున్న పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు ఎక్కువ పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పేదోడి బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**రేషన్ బియ్యం ఎవరైనా కొనుగోలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుంటాం...**

జిల్లా పరిధిలోని ఎన్స్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రతి రైస్‌మిల్లును నిత్యం చెక్ చేయడం జరుగుతుంది. రైస్‌మిల్లుల్లో పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసిన నిల్వ చేసిన అట్టి బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు ఈసి యాక్ట్ 1955 కింద కేసులను నమోదు చేస్తాం. లబ్దిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం వినియోగించుకోవాలి అలాకాకుండా బహిరంగ మార్కెట్‌ల్లో విక్రయాలు చేస్తే పట్టుబడితే అటువంటి వారిపై కూడా ఈసి యాక్ట్ 1955 కింద కేసులను నమోదు చేస్తాం. ఆటోల ద్వారా ఇండ్ల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్న సమాచారం అందితే నేరుగా పౌరసరఫరాల శాఖకు సమాచారాన్ని ఇవ్వాలని రేషన్ బియ్యం దందా ఎవ్వరు నిర్వహించినా అటువంటి వారిపై చట్టపరంగా చర్యలను తీసుకుంటాం.



... శ్రీనాథ్, పౌరసరఫరాల జిల్లా అధికారి, వనపర్తి

## తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, తెరాస మోసం చేస్తున్నారు..

### కేంద్ర మంత్రులు పురుషోత్తం, కిషన్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజలను మోసం చేస్తున్నాయని కేంద్ర మంత్రులు పురుషోత్తం రూపాలా,కిషన్‌రెడ్డిలు ఫైరయ్యారు. ప్రజల కష్టాలు తీరాలన్నా పాలమూరు అభివృద్ధి చెందాలన్నా కేంద్రంలో ప్రధాని మోడీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. విజయ్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం రెండుగంటల ప్రాంతంలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని గంజ్ రోడ్‌లో బహిరంగ సభ నిర్వహించారు. అంతకు ముందు చౌరస్తాలో ఉన్న అంబద్కర్ విగ్రహానికి మంత్రి కిషన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర మంత్రులు పురుషోత్తం రూపాలా, కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కొండయ్య జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టి ఈ విజయ సంకల్ప యాత్ర కూడా వచ్చేపార్లమెంట్ సమరంలో బిజెపికి విజయాన్ని అందిస్తుంది. కొన్నేళ్లుగా ఏ పార్టీ కూడా దళితులను పట్టించుకోలేదు. కాశ్మీర్‌లో రిజర్వేషన్ ఇవ్వలేదు, మోడీ చొరవతో 370 ఆర్టికల్ రద్దు చేయడంతో కాశ్మీర్ లోను ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది. మోడీ ప్రభుత్వంలో అభివృద్ధికి వచ్చే నిధులు ఢిల్లీలో డిపాజిట్ చేస్తే మక్తల్ వరకు నేరుగా వచ్చి చేరతాయి. 9ఏళ్ల బిజెపిపాలనలో ఎక్కడకూడా కరెప్షన్ జరగలేదని, కనీసం ఒక్కరూపాయి కూడా ఇతరులు ముట్టుకోలేరని మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. తెలంగాణను దోచుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు దొందే ఆ రెండు పార్టీలు కుటుంబ పార్టీలే మోసపూరిత హామీలు ఇచ్చే పార్టీలే కెసిఆర్ కుటుం బ పాలనలో ఖాయా పియా ఛాలెగయా అన్నట్లే ఉందని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దోచుకునేందుకు రాహుల్‌గాంధీ మరోసారి వస్తున్నారు. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని మోడీ ఒక్క భారతదేశానికి కదు ప్రపంచానికే ఆదర్శనీయుడని ఆయన హయంలో ఈ పదేళ్ల పాటు దేశంలో సుభిక్షమైన పాలన సాగిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ గెలిస్తే ప్రజల కష్టాలు తీరుతాయని మోడీ పేద కుటుంబ నుంచి వచ్చిన వ్యక్తి అని ఆయనకు ప్రజల కష్టాలు తెలుసని ఆయన చేస్తున్న పనులు చూసే దేశ ప్రజలందరు ప్రధాని మోడీ పాలనను కోరుకుంటున్నారన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాల, విద్యుత్, రోడ్లు, వంటగ్యాస్ ఇతర కల్పనలో మోడీ సక్సెస్ అయ్యారు. రైతులపరిస్థితి గమనించి ఎరువుల పై సబ్సిడి ఇస్తూ రైతులకుమేలు చేస్తున్నారని తెలంగాణలో గుంతలు లేని విశాలమైన రోడ్లు వేస్తున్నామని, ఇది బిజెపి ఘనత అని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే కరెంటు బిల్లు మాఫీ, రుణమాఫీ చేస్తామని చెప్పిన మాటను ఇప్పుడు 100 రోజులు అంటూ మాట మారుస్తున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీను అమలు చేయకపోతే కెసిఆర్‌ను ప్రజలు ఇంటికి పంపారు. అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణమ్మ అన్నారు. ఇచ్చిన ప్రతి మాట నిలుపుకునే ఏకైక పార్టీ బిజెపి అని ఏ పార్టీ కూడా తమ ప్రధాని పేరు చెప్పుకోదు, మోడీకి రాహుల్ పోటీగా తట్టుకోగల్గుతారా అని ఆమె ప్రశ్నించారు. మక్తల్‌లో ఒక్క అభివృద్ధి జరగలేదని పెద్ద ఆసుపత్రి లేదని, డిగ్రీకళాశాల ఇలాంటిపరిస్థితి మారాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుతున్నారని అరుణమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు పటాకులశ్రీను, నల్గొండజిల్లా అధ్యక్షుడు, కేంద్రరాష్ట్ర బిజెపి అనుబంధ రాష్ట్ర జిల్లాఅధ్యక్షులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## పాలమూరుజిల్లాను నంబర్‌వన్ స్థానంలో నిలపాలి..

- పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి
- డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



డిజిటల్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఎ మ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పదవ తరగతి చదివే విద్యా ర్థులను కోరారు. మంగళవారం మాడ్రన్ హైస్కూ ల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లావంశీచందర్‌రెడ్డి సహకారంతో జిల్లా ఎన్ ఎస్‌యుఐనాయకులతో కలిసి పదవతరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అలాగే ఎమ్మెల్యేకు వివిధ సందర్భాలలో అందించిన నోట్‌బుక్స్‌ను విద్యార్థుల కు, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, మాజీ జడ్పీటిసి కె.శేఖర్‌నాయక్, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకులు రమేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్, సత్యం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చక్రం తిప్పుతున్న
# కాంట్రాక్టర్లు..!

- విద్యుత్ శాఖలో వాళ్లదే పెత్తనం - తప్పడు బిల్లులతో నిధుల స్వాహా..
- ఇన్‌చార్జి ఎస్ఈ బదిలీ వెనక కారణం అదేనా ?
- మరో ఇన్‌చార్జిగా ఎస్ఈగా వెంకటరమేశ్ విధుల్లోకి..

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో అవినీతి లెక్కలు సెట్ చేయాలంటూ కాంట్రాక్టర్లు తమకు ఉన్నతాధికారులు అనుకూలంగా ఉండాలనుకుంటారు.. అయితే అధికారులు సైతం కాంట్రాక్టర్ల మాట వినాల్సిందే..లేదంటే రాజకీయ పలుకుబడితో ఉద్యోగులను బదిలీ చేయడానికి సైతం వెనకాడరు. మహబూబ్‌నగర్ విద్యుత్ శాఖలో ఇలాంటి కోకొల్లలు. ఎక్కడైనా కాంట్రాక్టర్లు చేయాల్సిన పనులకు అధికారులు తనిఖీలు నిర్వహించి బిల్లులు పాస్ చేయించాల్సి ఉంటుంది. ఉంటుంది. ఇక్కడ మాత్రం అధికారులు తమ వినాల్సిందే అనే రీతిలో తమ పలుకుబడి ఉపయోగిస్తున్నారు. రాజకీయ నాయకుల అండతో ఉన్నత స్థాయి ఉద్యోగులను తమచేతుల్లో పెట్టుకుని ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రం స్థాయిలో చక్రం తిప్పే సత్తా ఉన్న కాంట్రాక్టర్లు ఉండడంతో జిల్లా స్థాయి ఎస్ఈఅను బదిలీ చేయించడం ఎంత పని అనే తీరులో వ్యవహారాలు నడిపస్తున్నారంటే అతిశయోక్తి కాదు.


విద్యుత్ సబ్‌స్టేషన్

మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యాశాఖలో అధికారులకు స్వేచ్ఛ లేకుండా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని పలువురు అధికారులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కొత్తలోనే జిల్లా ఎస్ఈ గా పని చేసిన శ్రీరామమూర్తిని బదిలీ చేసి సీఎండీఆర్ కార్యాలయానికి ఆదివారం రిలీవ్ చేస్తూ ఆర్డర్లు కూడా ఇచ్చారు. ఆయన స్థానంలో నారాయణపేట ఎస్ఈ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభాకర్‌ను మహబూబ్‌నగర్‌కు ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. అయితే ఆయన విధుల్లో చేరిన నాటి నుంచి కొంత మంది కాంట్రాక్టర్లకు నచ్చలేదు. ఎక్కడా అవినీతి అక్రమంగా బిల్లులు చేసినా సహించకపోవడంతో ఇక కొంత మందికి ఇబ్బందిగా మారింది. పలు పత్రికల్లో అవినీతి అరోపణలపై కథనాలు కూడా రావడంతో ఎస్ఈ విచారణ జరిపి చర్యలు కూడా తీసుకున్నారు. పాలమూరులోని టీడీ గుట్ట సబ్‌స్టేషన్‌లో మీటర్లను బిగించకుండా దాచిపెట్టి వినియోగదారులపై తప్పుడు బిల్లులు చేస్తున్న ఏఈ, లైన్‌మెన్‌పై, అదేవిధంగా భూత్పూర్‌కు చెందిన వెంకటమ్మ కాంట్రాక్టర్ వెల్కిచర్ల రైతుల వద్ద డబ్బుల డిమాండ్ విషయంలో లైసెన్సు రద్దు చేసి బ్లాక్ లిస్టలో పెట్టడం లాంటి చర్యలు తీసుకున్నారు. పాలమూరులో కొందరు కాంట్రాక్టర్లు గతంలో చేసిన పనులకు బిల్లులు పెడితే పరిశీలించి చేస్తానని చెప్పారు. అయితే కొన్ని బిల్లులకు సంబంధించి లెక్కల విషయంలో తేడా ఉండడంతో విచారణ అనంతరం బిల్లులు పాస్ చేయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడంతో వారు తమకు అనుకూలంగా ఉన్న అధికారులు ఉండాలన్న కోణంలో బదిలీ చేయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కార్యాలయంలో బాహాటంగానే చర్చలు జరపడం గమనార్హం. ఇందులో భాగంగానే పాలమూరు ఇన్‌చార్జిగా కొనసాగుతున్న నారాయణపేట ఎస్ఈ స్థాయంలో మహబూబ్‌నగర్‌కు హైదరాబాద్ నుంచి బదిలీ చేయించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. విద్యుత్ చౌర్య పరిశోధన శాఖలో పని చేస్తున్న వెంకటరమేశ్‌కు ఇన్‌చార్జి ఎస్ఈగా బదిలీపై వచ్చారు.

**20ఏండ్లుగా గుత్తాధిపత్యం..**

పాలమూరుకు చెందిన ఓ కాంట్రాక్టర్ గత 20ఏండ్లుగా విద్యుత్ శాఖలో టెండర్లు దక్కించుకుంటూ, తమకు అనుకూలంగా లేని అధికారులపై వేటు వేయిస్తూ ఏకచత్రాధిపత్యం చలాయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ కనుసైగలో పనిచేయకుంటే, భయపెట్టించి బదిలీ పేరుతో ఇతర ప్రాంతాలకు పంపించడం జరుతూ వస్తున్నది. సదరు కాంట్రాక్టర్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రం గోదాముల కాంట్రాక్ట్ పొందారు. ఇక్కడ రైతులకు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రైవేట్ పనులకు బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే మరమ్మతు చేయాల్సి ఉంటుంది. వీటికి ప్రభుత్వం నుంచి ట్రాన్స్‌ఫార్మతో కొంత కమీషన్ లెక్కన ఒప్పందాలు రేండేండ్ల పాలు జరిగాయి. ఇలా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 14 ఉన్నాయి. అయితే గతంలో సదరు కాంట్రాక్టర్‌కు చెందిన జడ్చర్ల, మహబూబ్‌నగర్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాల్లో షార్ట్ సర్క్యూట్ జరిగింది. అయితే విద్యుత్ శాఖలో అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే రోజులు కావాలని ఇంజినీర్లు, అధికారులు వాపోతున్నారు.

## ఆత్మకూరులో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సుడిగాలి పర్యటన..

**అమరచింత,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** అమరచింత,ఆత్మకూర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశాలకు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,మక్తల్ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అమరచింత,ఆత్మకూరు పట్టణాలను అభివృద్ధికి సహకరించాలని వనపర్తి జిల్లాలో ఉన్న మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. అనంతరం ఆత్మకూర్ పట్టణంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,మక్తల్ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మార్చురీ గది లేక ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే మార్చురీ నూతన గది నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,వైద్య బృందానికి తెలిపారు. అలాగే ఆస్పత్రిలో సిబ్బంది తో పాటు నూతన వైద్య భవనాలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. అలాగే ఆత్మకూరు పట్టణ శివారులోని డిగ్రీ కళాశాలను పరిశీలించారు. డిగ్రీ కళాశాల లో అదనపు గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కళాశాల బృందం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిగ్రీ కళాశాలలో అదనపు గదులు విద్యార్థులకు తాగునీరు, కాంపౌండ్ వాల్, విద్యుత్తు,తో పాటు డిగ్రీ కళాశాల ఆత్మకూరు పట్టణానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉండడం వల్ల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి అన్నారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర చెరువు కట్టను పరిశీలించారు. వనపర్తి మహబూబ్‌నగర్ వెళ్లే వాహనాలు చెరువు కట్ట రోడ్డుపై వెళ్లడం వల్ల రోడ్డు చిగుళ్ళు పడుతున్నాయని తక్షణమే చెరువు కట్టపై బార్కేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, మంగమ్మ నాగభూషణం గౌడ్, గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్లు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అమరచింత మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాయిదా..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి


ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ సేవలు...

**వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు**



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**వాసవీక్లబ్ సేవలు అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్నాయని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని వీవీ ఫంక్షన్‌హాల్‌లో వాసవీక్లబ్ ఫస్ట్ క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు పాత సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గవర్నర్ జగదీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పరిధిలో క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో సమాజంలోని విభిన్న వర్గాలకు వాసవీక్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తామన్నారు. మహబూబ్‌నగర్ పరిధిలోని అన్ని క్లబ్‌లలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కల్వ హరికృష్ణ,ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కలిమిచెర్ల రమేష్, జిల్లా బాధ్యులు కలిమిచెర్ల గోపాల్, గుబ్బ ఆంజనేయులు, కొట్ర శ్రీనివాస్, భీమిశెట్టి హన్మంతు, జూలూరు సత్యం, సంతోష్, శ్రీనివాసులు, కల్వ ఆంజనేయులు, అశోక్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## శివాజీ విగ్రహ ఆవిష్కరణకు దారమోని బ్రదర్స్ సాయం



**కొత్తకోట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బైపాస్ దగ్గర అతి సుందరంగా సిద్ధం చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠత కార్యక్రమం ఈ నెల 23న చేపడు తున్న సందర్భంగా కానాయపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దారమోని సత్యనారాయణ కుమారులు దారమోని బ్రదర్స్ డి.బాలరాజు, డి.నాగరాజు, డి.రామరాజులు ముప్పై వేల రూపాయలు ఆర్థికసాయం హిందు వాహిని శాఖ సభ్యులకు అందజేశారు. విగ్రహ ఆవిష్కరణలో భాగంగా మా కుటుంబం భాగస్వాములు కావాలని కోరుతూ ఈ చిన్నసాయాన్ని కార్యక్రమాన్ని వాడుకోవాలని దారమోని బ్రదర్స్ కోరారు. ఛత్రపతి శివాజీ మహరాజు విగ్రహం కొత్తకోటలో పెద్దఎత్తున ఏర్పాటు చేయడం పట్ల హిందు వాహని శాఖ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందువాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**అలంపూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు బుధవారం నాడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 33 కెవి శాంతినగర్ 1 ఫీడర్‌లో లైన్లకు తాకే చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం తో పాటు అలంపూరు సబ్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ సెక్షన్, ఉండవెల్లి సెక్షన్, ఎర్రవల్లి సెక్షన్ మానవపాడు సెక్షన్ల ఉండవెల్లి సెక్షన్,ఎర్రవల్లిసెక్షన్ మానవపాడు సెక్షన్ల పరిధిలోని వివిధ 33/11 కెవి సబ్ స్టేషన్ లైన రామాపురం, ఉండవెల్లి, మారమునగాల,అలంపూర్ చౌరస్తా,బీచుపల్లి,కోదండాపూర్,ఇటిక్యాల,చాగపూర్, సాతర్ల, శాసనూలు,ఆర్.గార్లపాడు, జల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్లు ఆయా 11కెవి ఫీడర్లలో మెయింటెనెన్స్ పనులు (పనిచేయనటువంటి విద్యుత్ సామాగ్రి మార్చుట) చేయటం జరుగుతుంది. కావున పైన తెల్పిన ఆయా సబ్ స్టేషన్‌ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరు. విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి
## వినతిపత్రం అందజేస్తున్న టిఎంఆర్ మైనార్టీ యూత్



**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం గోపాల్‌పేట రోడ్డులోని ముస్లిం ఖబరస్థాన్ యందు స్థలాలు కబ్జాలు గురి అవుతున్నాయి. మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఒక సెక్యూరి టీ గార్డును ఏర్పాటు చేయాలని రాత్రివేళ తాగుబోతోళ్ల సమస్యలను ఎక్కువగా ఉన్నాయని టియంఆర్ మైనార్టీ యూత్ ఎమ్మెల్యేకి మెమోరాండం ఇవ్వడం జరిగింది.వారు వెంటనే స్పందించి పనులు మొదలు పెడతానని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయకర్త సతీష్‌కి ధన్యవాదాలు తెలిపారు. మెమోరాండం కాపీ ఇచ్చిన యండి లతీఫ్, యండి అస్లాం పటేల్, యండి జహంగీర్, యండి మన్సూర్ అలి,యండి అస్లాం,యండి సమీర్, యండి నబీల్, యండి సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తికి మాజీ మంత్రివర్యులు సన్మానం..



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** శతాబ్ది వేడుకలు సమాజానికి స్ఫూర్తిదాయకం. బి.ఆర్.యస్ పార్టీ రాజకీయ శిక్షణ కన్వీనర్ మెంటేపల్లి.పురుషోత్తం రెడ్డి మాతృమూర్తి మాణిక్యమ్మ 100 ఏండ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా మెంటేపల్లి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి సతీమణి వాసంతి సన్మానం చేసి పాదపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ అందరి ఆస్థి అని త్యాగాలకు ప్రతిరూపం అమ్మ అని అన్నారు.తల్లిని ప్రేమతో చూసుకొని వేడుకలు నిర్వహిస్తున్న పురుషోత్తం రెడ్డి సోదరులను అభినందించారు. ఇటువంటి వేడుకలు సమాజానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని అన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,శ్రీనివాస్ పూర్ మాజీ సర్పంచ్ నరసింహ మండల పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్త కరెంటు పోల్స్ స్తంబాలు
## ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** నాలుగో వార్డ్ లోని బాలనగర్ నర్సింగయపల్లి లో కరెంటు లూజ్ కనెక్షన్ మరియు కొత్త తంబాలు ఏర్పాటు చేయాలని ఈ యొక్క సమస్య వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకోపోగ వెంటనే సంబంధిత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌కి కరెంటు పోల్స్ సాంక్షన్ చేయమని డిఇకి చెప్పడం జరిగింది. వెంటనే స్పందించిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంటు డిఇ మరియు ఏడి మరియు వనపర్తి ఏఇకి వారు కరెంటు పోల్స్ సాంక్షర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పద్మ పరుశురాం మాట్లాడుతూ నాలుగో వార్డ్ పూర్తిగా స్లం ఏరియా హౌస్ కట్టు ఏరియా కాబట్టిఈ విధమైన సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకుపోవడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి దశలవారీగా ఈ యొక్క వార్డ్ అభివృద్ధికి తగిన నిధులు ఇస్తానని వారు మాట ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ప్రజల తరపున ఎమ్మెల్యే మేఘా రెడ్డికి శుభాభివందనం తెలియడం జరిగింది.

## విద్యార్థి లే ఉపాధ్యాయులైన వేళా..



**కొత్తకోట,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా పాఠాలు బోధిస్తారో ఆ తీరును విద్యార్థుల ద్వారా తెలియజేసేందుకు స్వయంపరిపాలన కార్యక్రమం నిర్వహించారు.సబ్జెక్ట్ వారిగా విద్యార్థులను ఉపాధ్యాయు లుగా మారి పాఠాలు చెప్పారు.అలాగే విద్యార్థులు మంచి మంచి దుస్తులు వేసుకొని అలంకరణతో పాఠశాలలో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థులు ఉపాధ్యాయ స్థానములో ఉండే అనుభూతి కలుగుతుందని తెలిపారు.అలాగే విద్యార్థుల్లో ఉండే సృజనాత్మక ఆలోచనలు బయటపడతాయని అన్నారు.ఈ స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల పండగ వాతావరణం నెలకొంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి,బేతన్ గౌడ్,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్,10వ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్, 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలన్నారు. ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 నుంచి 12గంటల వరకు కొనసాగుతాయని, అదే విధంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 02 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్మీడియట్‌కు 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 10వ తరగతి పరీక్షలకు 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. జవాబు పత్రాలను పార్శిల్ చేయడానికి పోస్టల్ అధికారులు సహకరించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ప్రశాంతా వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, జిల్లా రవాణా అధికారి చిన్నబాలు, డీపీఓ కృష్ణ, డీపీఆర్ఓ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నరేష్‌బాబు, ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# వీపనగండ్ల పోలీస్ స్టేషన్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రక్షిత

**వీపనగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వీపనగండ్ల పోలీస్‌స్టేషన్ మంగళవారం నాడు జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, ఐపీఎస్ ఆకస్మాత్తుగా తనకి చేశారు. వీపనగండ్ల పిఎస్ నందు గల పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత ఎస్సై నందికర్ నాయుడుని అడిగి కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా యు.ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు 174 సిఆర్ పిఎస్ తదితర కేసులను, మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్‌షీట్లు సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్ని ఆదారాలు సేకరించి చార్జిషీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సిసిటియన్ఎస్ లో



పోలీస్ స్టేషన్‌ను అకస్మాత్తుగా
తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, ఐపీఎస్

ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలోని ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకుని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకుని తరచుగా బీట్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడిలు, తదితరనేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్‌యాప్‌ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారి పై యన్‌డిపిఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తి స్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు.

# సంపత్‌కుమార్‌కు అనుకూలంగా వెలిసిన నియోజకవర్గంలో పోస్టర్లు..

**వీపనగండ్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మరి సీటు ఎవరికో నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న నాయకులు తమ పోస్టర్లను అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న నాయకులు తమ పోస్టర్లను విస్తృతంగా పంపిణీ చేస్తూ గోడలకు అతికిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే ఏఐసిసి కార్యదర్శి ఎక్స్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ రేవంతన్న దండుగా ప్రజాపాలనకు అండగా సాగుదాం ఎంపీ ఎన్నికల్లో విజయానికై అని నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పోస్టర్లు వెలిశాయి. అయితే వీటిని సంపత్‌కుమార్ స్వయంగా వేయించినట్లు తెలుస్తుంది. అయితే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ టికెట్లు ఆశించేటువంటి నాయకులు ఎక్కువగా ఉన్నప్పటి నుండి వరకు మొదటి నుండి మల్లు రవి ఎంపీ టికెట్లను ఆశించడం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం వల్ల ఇక్కడి ఎంపీ టికెట్‌కు ఎక్కువగా కార్యకర్తలు పోటీ పడుతున్నట్లు సమాచారం అయితే పార్లమెంటు నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఎక్కువగా గద్వాల అలంపూర్ మినహా అన్ని భారీ మెజార్టీగా గెలవడంతో దీనిపై పోటీ పెరుగుతుంది. ఈ పోటీలో కాంగ్రెస్ పార్టీ హై




నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకర్గంలో వెలసిన పోస్టర్లు

కమాండ్ ఎవరికి కాంగ్రెస్ టికెట్ ఇస్తుందో అన్న ఆసక్తి కార్యకర్తల్లో పెరిగింది అయితే ప్రధానంగా ఈ నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాగా ఉన్న పార్లమెంటు నియోజకవర్గంలో గత రెండుసార్లు తెలుగుదేశం పార్టీ టిఆర్ఎస్ గెలవడం జరిగింది. ఇప్పుడు ఈ పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అభ్యర్థులని ఆశిస్తున్నప్పటికి అల్లంపూర్ నియోజకవర్గం నుండి ఓడిపోయిన సంపత్‌కుమార్ కూడా దీన్ని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే సోమవారం నాడు జోగులాంబ అలంపూరు ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి పౌరసరఫరాల శాఖ పురావాస్తు శాఖ మంత్రి అయిన జూపల్లి కృష్ణారావు హజరయ్యారు. ఆయనతో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ఏసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ వనపర్తి ఎక్స్ ఎమ్మెల్యే చిన్నారెడ్డి మల్లు రవి జగన్నాథం తదితరులు ఈ సమావేశానికి హజరై ప్రసంగించారు. అయితే నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి అభ్యర్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికి అందులో భాగంగానే సంపత్‌కుమార్ కూడా పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని పోటీ చేయడానికి టికెట్టు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ తరపున తెలుస్తోంది. ఇందులో డా.మల్లురవి నీ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా కేటాయించడం వల్ల పార్లమెంటు టికెట్ ఎవరికి ఆశిస్తుందోనని కార్యకర్తల్లో చైతన్యంశమైంది.

## నీటి నాణ్యత,ప్రమాణాలు కీలకం..

**అవగాహనతోనే చేపల పెంపకంలో అధిక దిగుబడి సాధ్యం.. మత్స్యకళాశాల అసోసియేషన్ డీన్.డాక్టర్ నాగలక్ష్మి..**

**పెబ్బేరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** చేపల పెంపకంతో నీటి నాణ్యత,నీటి ప్రమాణాలు చాలా కీలకమని మత్స్య కళాశాల అసోసియేట్ డీన్.డాక్టర్ నాగలక్ష్మి తెలిపారు.నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు సహకారంతో పెబ్బేరు మత్స్య కళాశాలలో ఏర్పాటు చేసిన పెంపకం రైతులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవగాహనతోనే చేపల పెంపకంలో అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు.మంచి నీటిలో మిశ్రమ జాతుల చేపల పెంపకం పై తతీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలను వివరించారు.నీటి నాణ్యత,నీటి ప్రమాణలను పాటిస్తే చేపల చెరువులు కాలుష్యం బారి పడకుండా కాపాడుకోవచ్చన్నారు.మత్స్య కళాశాలలో చేపల వ్యాధుల నిర్ధారణ కేంద్రం,నీటి నాణ్యత విశ్లేషణ లాబరేటరీ సౌకర్యం ఉందన్నారు.లాబరేటరీలో నీటిని,మట్టిని,చేపలను ఉచితంగా పరీక్షిస్తామని తెలిపారు.చేపల పెంపకం రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ బుణలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఎం.ఎం.ఎస్.వై ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎచ్ భాను ప్రకాష్,డాక్టర్ ముత్తప్ప ఖవి,పశు వైద్యధికారి డాక్టర్ మాధవి,యూనియన్ బ్యాంక్ మేనేజర్ జి.సురేష్,కళాశాల సిబ్బంది,మత్స్య రైతులు పాల్గొన్నారు.



చేపల పెంపకం కార్యక్రమంలో పాల్గొన్న మత్స్య రైతులు

## వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి : ఇంట్రాశాఖ ఈఈ

**ఇటిక్యాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వచ్చే రెండు నెలల పాటు వేసవికాలం తీవ్రంగా ఉంటుందని గ్రామాలలో ప్రజలకు తాగునీటికి ఇబ్బం దులు రాకుండా చూడాలని అలాగే తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు నీటిని క్లోరి నేషన్ పకడ్బందీగా చేయాలని ఇంట్రాశాఖ ఈఈ శ్రీధర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులను వాటర్‌మెన్‌లను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వాటర్‌మెన్‌లతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు ఈ సందర్భంగా ఇంట్రా శాఖ ఈఈ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం కావడంతో గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అలాగే నీటిని పూర్తి స్థాయిలో క్లోరినేషన్ చేయాలని తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే పైప్‌లైన్‌లు లీకేజీలు లేకుండా చూసుకోవాలని లీకేజీలు ఉన్నట్లయితే సకాలంలో స్పందించాలని అదేవిధంగా గ్రామాలలో బోర్లు కూడా పని చేసే విధంగా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఓ మహ్మద్ అజార్ మొహియుద్దిన్, ఇంట్రా శాఖ ఏఈ వంశీసాగర్, వాటర్ గ్రిడ్ ఏఈ రమేష్, ఎంపిఓ భాస్కర్‌యాదవ్, ఎంఈఓ రాజు, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శులు, వాటర్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సరఫరాపై సమీక్షిస్తున్న అధికారులు

## జ్ఞాన భారతిలో ఘనంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ జన్మదిన వేడుకలు ..!!

**-హాజరైన జిల్లా నలుమూలల ట్రస్మా కరస్పాండెంట్లు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని జ్ఞాన భారతి హై స్కూల్‌లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి ట్రస్మా కరస్పాండెంట్లు,ప్రిన్సిపాళ్లు హాజరై ట్రస్మాకు ముచ్చటగా మూడోసారి వరుసగా అధ్యక్షుడిగా ఎన్నికై హాట్రిక్ కొట్టిన లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా కేక్‌లు కట్ చేసి పరస్పరం స్వీట్లు తినిపించుకున్నారు.వేడుకల్లో లక్ష్మణ్ సతీమణి,జ్ఞాన భారతీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్మయితో పాటు వారి కుటుంబ సభ్యులు,ట్రస్మా జిల్లా చీఫ్ అడ్వయిజర్ లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్,కోశాధికారి వేణుగోపాల్,లీగల్ అడ్వయిజర్ ఇంతియాజ్,మీడియా కన్వీనర్ గొడుగు వెంకటయ్య, ట్రస్మా పట్టణ అధ్యక్షు డు వంశీమోహన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రశాంతి,కోశాధికారి రాఘవేందర్‌తో పాటు ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతికుమార్,కార్యవర్గ సభ్యుడు నరేందర్‌జీ,భూత్పూర్ మండల ట్రస్మా కోశాధికారి సత్యనారాయణ(సత్యం),రిషి విద్యాసంస్థల అధినేత వెంకటయ్య తో పాటు ట్రస్మా పలు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న లక్ష్మణ్ కుటుంబ సభ్యులు



ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ జన్మదిన
వేడుకలకు హాజరైన వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు

## భూత్పూర్‌లో మల్లురవికి ఘనస్వాగతం..!!

**- స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ నాయకులు**



**భూత్పూర్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లురవి సోమవారం రాత్రి భూత్పూర్‌కు వచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు డాక్టర్ మల్లరవిని పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు గోవర్ధన్‌గౌడ్,లిక్కి విజయ్‌గౌడ్,నర్సింహ్మారెడ్డి,దొందు లక్ష్మీకాంత్‌రెడ్డి,హరియా నాయక్, పవన్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**పెబ్బేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా వంశీనాయుడు, డీఈఓగా మౌనిక, ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, డీఈఓ గా మౌనిక, ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, ఉపాధ్యాయులుగా కిరణ్, శివలక్ష్మి, స్రవంతి, గీత, అశ్విని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను భోదించారు. భవిష్యత్తు తరాలకు విద్య నేర్పే విధానం ఉపాధ్యాయుని గొప్ప సంకల్పమని విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే.ఆనంద్‌రెడ్డి, ఉపాధ్యాయులు రజినీ, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, నాగరాజు, పిఈటి అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీవీ ప్రభాకర రావుకు ఘన సన్మానం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వట్టెం దేవాలయ ఆవరణలో నిర్వహించిన ఆలయ పూజా కార్యక్రమాలకు మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహరావు కుమారుడు పీవీ ప్రభాకరరావు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాజీ గవర్నర్ రాధకృష్ణ ఆధ్వర్యంలో పీవీ ప్రభాకరరావును పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్‌రెడ్డి, సభ్యురాలు నాగరాణిలు పాల్గొన్నారు.

## జియో నెట్‌వర్క్ సేవలను మెరుగు పరచాలి



మర్రిపల్లిలో దిష్టిబొమ్మలా మారిన జియో టవర్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపల్లి గ్రామంలో జియో నెట్వర్క్ సేవలను మెరుగుపరచా లని గ్రామస్తులు కోరుతున్నారు. మంగళవారం వినియోగదారులు మాట్లాడుతూ జియో సిగ్నల్ సరిగా లేక చాలా ఇబ్బందులు పడు తున్నట్లు వారు చెప్పారు. జియో సిగ్నల్ సమస్య వల్ల మొబైల్ ఫోన్‌లో ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సేవలకు అంతరాయం కలుగుతుందని వారన్నారు. పెరిగిన జియో వినియోగదారులకు అను గుణంగా జియో సేవలను కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని గ్రామ స్తులు పేర్కొన్నారు. నిత్యం మొబైల్ నెట్‌వర్క్‌లకు అలవాటు పడిన ప్రజా నీకంలో సిగ్నల్‌తో విసుగు వస్తుందని వినియోగదారులు వాపోతున్నారు. జియో వ్యాపారం మీద పెట్టిన శ్రద్ధ వినియోగదారులకు సేవలందించడంలో లేదని వారు అంటు న్నారు. ఇప్పటికైనా సంబంధిత జియో అధికారుల స్పం దించి మెరుగైన సేవలందించాలని జియో వినియోగదారులు కోరుతున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధ న చేసి స్వయం పాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్, డీఈఓగా కిరణ్, ఈఓగా అక్ష య్, కాంప్లెక్స్ హెచ్‌ఎంగామురళి, హెచ్‌ఎంగా వరలక్ష్మిలు, ఛాత్రోపాధ్యాయు లుగా 22 మంది విద్యార్థులు వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధిం చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాకు ఎంతో ఓపికతో మాకు విద్యను అందిస్తున్నారో అర్థం అయిందని సార్‌వాళ్లు చెప్పేవిషయాలు పాటించి, భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుంటామని వారిలక్ష్యాలను తెలియజేశారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామారావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలుశ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులను ప్రత్యేకంగాఅభి నందించారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే, మీపైన మీకు నమ్మకం ఉంచుకుని బాగా చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాలమణి, వెంకటేష్, పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్, జానకిరాంలు పాల్గొన్నారు.

## కెటిదొడ్డి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన షాహిదాబేగం



**కెటిదొడ్డి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కెటి దొడ్డి మండల తహసిల్దార్‌గా పని చేస్తు న్న సరితారాణి గట్టు మండల తహసి ల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో అయిజ మండల తహసి ల్దార్‌గా పని చేస్తున్న షాహిదాబేగం బది లీపై కెటిదొడ్డి తహసిల్దార్ కార్యాల యానికి తహసిల్దార్‌గా షాహదాబేగం మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆమె అన్నారు. అదే విధంగా మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిటి శివ శంకర్, ఆర్‌ఐ ఉదయ్‌కిరణ్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ధరణి, కంప్యూ టర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజికన్యాయ దినోత్సవం




**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వ ర్యంలో సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి. ఆదేశానుసారము తో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి పట్టణ సీఐ నాగభూషణ్ రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నాగభూషణ రావు భరోసా సెంటర్ గురించి మాట్లాడుతూ అత్యాచారానికి, లైంగిక వేధింపులకు గురైన బాల బాలికలను ఒకే గొడుగు కిందికి తీసుకొని వచ్చి అన్ని రకాల సేవలు అందించడం జరుగుతుంది. బాధి తురాలికి ప్రశాంతమైన వాతావరణము కల్పిస్తూ బాధితులకు మేమున్నామని భరోసాని ఇవ్వడం జరుగుతుంది. ఈ భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, 161 రికార్డు స్టేట్మెంట్, మెడికల్ సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందని డిగ్రీ కళా శాల విద్యార్థులకు సిఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిన్నమ్మ తామ స్ భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శిరీష, కృష్ణ సాగర్, నాగలక్ష్మి, కీర్తి రాణి మరియు సఖి సి ఏ కవిత, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు (600) మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భీష్మ ఏకాదశి పురస్కరించుకొని నగర సంకీర్తన

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నా రాయణ రామానుజ స్వామి వారి మంగళాశాసనముల తోవికాస తరంగిణి వల్లభనగర్ శాఖ వనపర్తి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో సమతా కుంభ్ 24 శ్రీ రామానుజాచార్య మరియు 108 దివ్య దేశాల ద్వితీయ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ అదేవిధంగా ఆర్ద్ర నక్షత్రం మరియు శ్రీ భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి బయలుదేరి వనపర్తి నగరంలో నగర సంకీ ర్తన నిర్వహించడం జరిగింది. దీనిలో అనేకమంది ఆనందంగా పాల్గొని వన పర్తి నగర వీధులలో జై రామానుజ జై జై రామానుజ, జై శ్రీమన్నారాయణ పాల్గొనండి ముచ్చింతల సమతా మూర్తి కేంద్రంలో సమతా కుంభ్ లో పాల్గొనండి అని నినాదాలతో నగర సంకీర్తన నిర్వహించడం జరిగినది. దీనికి భక్తుల నుండి నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## శ్రీచైతన్య పాఠశాలలో పాదపూజ కార్యక్రమం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఈశ్వర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశా లలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రు లకు పాదపూజ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం భాస్కర్‌రెడ్డి, కోఆర్డినేటర్ మధుసూదన్, డీఎన్‌శివకుమార్, ప్రిన్సిపల్ రాజీవ్‌ప్రియ దర్శన్‌లు మాట్లా డుతూ తల్లిదండ్రులు వారి యొక్క విశిష్టత, కుటుంబ ప్రేమాభి మానాలు, గౌరవం, వారితో ఎలా కలిసి ఉండాలో వివరించారు. ఆ తర్వాత తల్లిదండ్రు లకు విద్యార్థులచే పాదపూజా కార్యక్రమం నిర్వహించి శాలువాలతో సత్క రించారు. కార్యక్రమంలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రధానిగా పీవి చేసిన కృషి నిరుపమానమైనది

● పీవికుమారుడు పివి ప్రభాకర్‌రావు



వట్టెం వెంకన్న ఆలయంలో పూజలు పాల్గొన్న పివి కుమారుడు పివి ప్రభాకర్‌రావు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన కృషి నిరుపమానమైంది. దేశం దాదాపు దివాళా తీసే పరిస్థి తులు ఉన్న ఆయన తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలే ఈరోజు దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశాయని పివి కుమారుడు పివి ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవ స్థానమును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటి ఛైర్మన్ అనంత నర్సింహారెడ్డి వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్‌రెడ్డి దేవాలయ అర్చక బృందం పూర్ణకుంభ స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర కరణం నియోగి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గొప్ప రాజనీతిజ్ఞుడైన పివికి కేంద్ర భారతరత్న పుర స్కారం ప్రకటించిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పివి కుమారుడు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మా తండ్రి పివి నర సింహారావు ఒక వ్యక్తికాదు శక్తి అని అన్నారు. పలు ఆర్థిక సంస్క రణలతో మన దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు అత్యంత శ్రమ పడ్డారని, అటువంటి వ్యక్తికి భారతరత్న ప్రధానం చేయడం



మనందరికి గర్వకారణమని అన్నారు. బార్ కౌన్సిల్ ఛైర్మన్ అనంత నరసింహారెడ్డి ప్రసంగిస్తూ ఒక వ్యక్తి పుట్టుకతో కాదు, చేతల వల్ల గొప్పవాడవుతాడు, కౌటిల్యుడు చెప్పిన ఈ మాటలు పీవీ నరసింహా రావుకు అతికినట్లు సరిపోతాయన్నారు. యావత్ భారతదేశానికి పివి నరసింహారావు చేసినటువంటి సేవలు మరువలేనివని ప్రపంచ నేతలకు మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తి తెలుగువాడు కావడం అది తెలంగాణ వాడు కావడం మనందరికి గర్వకారణమని అన్నారు. దేవస్థాన వ్యవస్థా పక సభ్యులు సందడి ప్రతాపరెడ్డి ప్రసంగిస్తూ తెలుగుజాతిని అంతర్జాతీయ పతాకంలో నిలిపినటువంటి మహావ్యక్తి పివి నర సింహారావు అని కొనియాడరు. అంతకు ముందు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బండారు రాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొనగా భరత్ కుమార్ నేతృత్వంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మేధావులు, సంఘం సభ్యులు, దేవస్థాన పాలకవర్గం పీవి నరసింహారావుకు నివా ళులర్పించి వారి కుమారుడు పీవీ ప్రభాకర్‌రావును ఘనంగా సన్మా నించారు. శ్రీ భీష్మ ఏకాదశి సందర్భంగా పారాయణం చేశారు.

# నేడు పాలమూరుకు విజయసంకల్ప యాత్ర

● బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీని వాస్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాలమూరు పార్లమెంట్ పరిధి లోని కృష్ణానది వద్ద ప్రారంభమైన విజయ సంకల్పయాత్ర బుధవారం జిల్లా కేంద్రంలోనికి రానున్నది. కావున పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్ర విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి పాల మూరు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మంగళ వారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడుతూ రేపు సాయంత్రం 6.30 గం.లు గడియారం చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ ఉంటుందని పట్టణంతో పాటు మండలాల నుంచి జనసమీకరణ భారీ ఎత్తున తరలించాలని వారు సూచించారు. సమావేశంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుబి. పద్మజారెడ్డి, బిజెపి పాల మూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెంట్ అభ్యర్థి ఏపి మిథున్‌రెడ్డి,



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి

జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, జిల్లా కోశాధికారి పాండురంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పచ్చిగట్ల అంజయ్య, పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, కౌన్సిలర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందయాత్ర

● ఆరు నెలలు..5వేల కిలోమీటర్లు

● బెంగళూరు నుంచి కాశీకి సైకిల్‌పై ప్రయాణం

● జడ్చర్లలో యాత్రికుడికి స్వాగతం పలికిన స్థానికులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** ఆనందంగా ఉండ డమే జీవితం అంటూ అందరూ ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో బెంగు ళూరు నుంచి కాశీకి యాత్ర ప్రారంభించిన యాత్రికుడు ముత్తుకు జడ్చర్ల లో స్థానికులు స్వాగతం పలికారు. సుమారు 6నెలల కిందట ప్రారంభిం చిన యాత్రను ఇప్పటికే 5వేల కిలోమీటర్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రా, ఒడిశా, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, బెంగుళూరు, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ ఇలా అన్ని రాష్ట్రాల ను చుట్టి వచ్చినట్లు వెల్లడించారు. గత ఆగస్టు నెలలో యాత్రను ప్రారం భించిన బెంగుళూరుకు చెందిన ముత్తు అనే వ్యక్తికి భార్య ఒక కుమా రుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరు పిల్లలు ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఉద్యో గం చేస్తున్నారు. తన యాత్రకు కుటుంబ పూర్తి సహకారం అంది స్తున్నారని చెప్పా రు. జీవితంలో చిన్న చిన్న విషయాలకు తగాదా లతో కుటుంబంలో ఇబ్బం దులు సమస్యలతో జీవితంలో ఆనం దంగా ఉండడమే మర్చిపోయి ఆరోగ్య సమస్యలతో సతమతమ వుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఆనందంగా సంతోషంగా జీవించాలని తన వంతుగా




సైకిల్ యాత్రికుడు ముత్తు

ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాత్రి జడ్చర్లకు చేరుకున్న సైకిల్ యాత్రికుడికి మాజీ ముడా డైరెక్టర్ బాద్మి రవిశంకర్ ఆశ్రయం, భోజన వసతి కల్పించారు. మంగళవారం తిరిగి తన యాత్రను ప్రారంభించారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకుని విద్యలో రాణించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని విద్యలో రాణించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం గట్టు మండల పరిధిలోని చాగదోన, మాచర్ల జెడ్పి హైస్కూ ల్, గట్టు బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. చాగదోన జెడ్పి హైస్కూల్లో విద్యార్థులతో ముఖాముచ మాట్లా డుతూ 10వ తరగతి విద్యార్థులను పాఠాలు చదవమని ఆదేశించారు. కాగా కొంత మంది విద్యార్థులు చదవలేక తడబడటంతో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు ను పిలిపించి ఎలాంటి బోధన చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠ శాలలో అన్ని వసతులు ఉన్న విద్యార్థులకు ఎందుకు చదవలేక పోతున్నా రని ప్రశ్నించారు. కొంతమంది విద్యార్థులు డ్రాప్ ఔట్స్ అవుతూ పాఠశాల లకు రాలేదని ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను పొలం పనులకు తీసుకువెళ్లి వారిని బడికి పంపకుండా చేస్తున్నారని ఉపాధ్యా యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థి తల్లిదండ్రులకు అవగా హన కల్పించి రానున్న 18 రోజులైనాపాఠశాలకు పంపేలా చర్యలు తీసు కోవాలని హెడ్‌మాస్టర్‌కు కలెక్టర్ ఆదేశించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి పదవతరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధిం చేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను మూడు గ్రేడ్లుగా విభజించి వారికి విద్యా బోధన చేయాలన్నారు. గత ఏడాది పదవ తరగతిలో జిల్లా లోని ఫలితాలలో చివరిస్థానం ఉన్నదని, ఈసారి వందశాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులుకృషి చేయాలన్నారు. వచ్చే సంవత్సరం విద్యార్థు లకు స్ఫూర్తి పొందేలా పదవ తరగతిలో ఉన్న 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం



గురుకుల విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ఏర్పాటు చేసుకుని చదవాలని అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నా రు. ప్రభుత్వం ఉచితంగా హాస్టల్ సదుపాయం కల్పించి ఉచితపుస్త కాలు, యూనిఫామ్, పాఠశాలలో ఫర్నిచర్, ఇతర సదుపాయాలు కల్పించి ఒదని తెలిపారు. పదిలో 100శాతం ఫలితాలు సాధించాలని పాఠశాల నిర్వాహకు లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లా డుతూ విద్యార్థులు విద్యలో ముందంజ ఉండేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఇంచార్జి ఇందిర, తాసిల్దార్ సరిత రాణి, ఎంపీపీ విజయ్‌కుమార్, ప్రత్యేక అధికారి ప్రియాంక, ఎంపీడీవో చెన్న య్య, పాఠశాల హెడ్‌మాస్టర్లుకాజా, నర్సింహులు, ఎంఈఓ కొండారెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ ఫ్లోరెన్సీ రాణి, జిల్లా కోఆర్డినేటర్ రఘు, ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు డ్రోన్ టెక్నాలజీని వినియోగించుకోవాలి

**లింగాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వరిసాగులో అధునాతన టెక్నాలజీని వినియోగంతో సత్ఫలితాలు సాధించవచ్చని వ్యవసాయశాఖ అధికాని నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో సాంకేతిక పద్ధతిలో డ్రోన్ పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారి నాగార్జునరెడ్డి మాటా ్లడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి, ఆర్థికంగా ముంద డుగు వేయడానికి అధునాతన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. వరిలో సస్యరక్షణకు పురుగు, తెగుళ్ళ నివారణ అన్నదాతలకు మందుల ఖర్చుతో పాటు శ్రమతో కూడిన పనిగా చెప్పారు. ప్రస్తుతం వరిలో మొదటి చీడలో చీడపీడల నివారణకు అత్యుత్తమ సాంకే తిక పద్ధతిగా డ్రోన్‌ను ఉపయోగించి మందును వృథా కాకుండా అతి తక్కువ సమయంలో తక్కువ నీటితో పిచికారి చేపడితే రైతుకు లబ్ది చేకూ రుతుందన్నారు. డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 6 నుంచి 10



అవుసలికుంటలో సాంకేతిక డ్రోన్ పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

నిమిషాలలో ఒక ఎకరం పొలంలో 10 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయడం ద్వారా కూలీల ఖర్చు, సమయాన్ని కూడా ఆదా చేయవచ్చని రైతులకు వివరించారు. ఏఈఓ సురేంద్రరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## చేనేత మగ్గాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**అమరచింత, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** అమరచింతలో హ్యాండ్లూమ్ (చేనేత వస్త్ర తయారీ) కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి సందర్శించారు. అమరచింత చేనేత వస్త్రాల తయారీ గురించి నేతన్నలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా మగ్గం పై కూర్చుని వస్త్రాలను నేసే తీరు తెలుసుకున్నారు. అదేవిధంగా చేనేత కేంద్రం పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ వేరే ప్రదేశానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు కలెక్టర్ అమరచింత బస్టాండ్ ప్రహరీ నిర్మాణానికి సంబ ంధించి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## బాధితుడికి ఎల్‌ఓసి చెక్కు అందజేత



బాధితుడికి ఎల్‌ఓసి చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన బోయ బక్క తిరుపతయ్య గుండె సంబంధిత సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేసి ఒక స్టంటును అమర్చారు. మరో రెండు స్టంట్ లు అమర్చేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉండడం వల్ల గ్రామ నాయకులు పాపిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రభుత్వం తరపున రెండు లక్షలరూపాయల విలువ గల ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ ఓ సి చెక్కు ను పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అత్యంత ఖరీదైన శాస్త్ర చికిత్సల్లో ఒకటైన గుండె సహా యం అందించి తమ కుటుంబానికి భరోసాగా నిలిచిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉప్పునుంతల తహసీల్దార్‌గా శ్రీకాంత్



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ఉప్పునుంతల తహసిల్దార్‌గా శ్రీకాంత్ మంగ ళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసిల్దార్ తబితారాణి అచ్చం పేట ఆర్డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్ల డంతో ఆమె స్థానంలో అమ్రాబాద్ తహసి ల్దార్‌గా పని చేసిన శ్రీకాంత్ ఉప్పునుంతలకు బదిలీపై వచ్చారు. మండలంలో తక్కువ సమయంలోనే తబితారాణిబదిలీపై వెళ్లారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ శ్రీకాంత్‌ను సంబం ధిత అధికారులు సాదరంగా ఆహ్వానం పలుకుతూ ఘనంగా సన్మానించారు.

## మక్షపద్మ అవార్డు అందుకున్న జహంగీర్



మక్ష పద్మ అవార్డు అందుకుంటున్న జహంగీర్

**బిజినేపల్లి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** మక్ష గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన జాతీయ మక్షపద్మ అవార్డును గంగారం గ్రామానికి చెందిన గాయకుడు జహంగీర్ సోమవారం అందుకున్నారు. నేషనల్, ఇంటర్నేషనల్ అవార్డు సెలబ్రేషన్స్ 2024లో భాగంగా జాతీయ మక్ష పద్మ అవార్డును హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. గ్రామీణ పల్లె వాతావరణంలో పుట్టి పెరిగి మన చుట్టు ఉన్న సహజ వనరులు, తెలంగాణ ఉద్యమం, పండుగలు, ప్రజల్ని చైతన్యపరిచే పాటలు రాయడం, ఆలపించడం వంటి కార్యక్రమల్లో జాంగీర్ తన ప్రతి భను చాటినందుకు గాను మక్ష గ్లోబల్ ఫౌండేషన్ వారు అవార్డును అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మక్ష గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**రేవల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని గౌరి దేవిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి (41) వయస్సు సోమ వారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదేవిధంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన మారురి కొండమ్మ, జగపతిరావు భార్య సోమవారం రోజు మరణించింది. ఇద్దరి బాధిత కుటుంబాల ఈ విష యాన్ని రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శిలారెడ్డి, వాడల పర్వతాలు విషయం ఎమ్మెల్యే తో వివరి ంచగా మానవత దృక్పథంతో స్పందించి తూడి మేఘా రెడ్డి అభయస్తం ద్వారా 5000 వేల రూపాయలను వారి కార్యకర్తల ద్వారా ఆర్థిక సహా యంచేయడంజరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాడల పర్వతాలు, గౌరిదేవిపల్లి, గొల్లపల్లి గ్రామానికి శేఖర్ రావు, నిరంజన్ రావు, భాస్కర్ రావు, చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం



**పెద్దమందడి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో మంగళవారం శివాలయం దగ్గర మహా పడి పూజ కార్యక్ర మాన్ని శివస్వాములు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే స్వామి వారికి వివిధ రకాల పూజలు, హెూమాలు, అభిషేకాలు, భజనలు శివ స్వా ములు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామానికి చెందిన భక్తులు వేలాది తరలివచ్చి స్వామి వారికి మొక్కు లు చెల్లించారు. మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య దంపతులు శివ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. మధ్యాహ్నంనృత్యాలతో శివ స్వాములు భజనలు , సంకీర్తనలు నిర్వహించారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన కళాశాల ప్రిన్సిపాల్



ప్రిన్సిపల్ డా. ఎస్. విద్యారాణి

**బిజినేపల్లి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** సిఎస్ఐఆర్, యుజిసిలు సంయుక్తంగా డిసెంబర్ 2023లో జాతీయ స్థాయిలో నిర్వహించిన నెట్ అర్హత పరీక్ష ఫలితాల్లో పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వం ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. విద్యారాణి ఆల్ ఇండియా 163వ ర్యాంకుతో అర్హత సాధించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సోమవారం విడుదలైన ఫలితాల్లో ఫిజి కల్ సైన్సెస్ విభాగంలో జాతీయ స్థాయిలో 26,598 మంది అభ్య ర్థులు హాజరుకాగా 3602 మంది అర్హత సాధించారని తెలిపారు. 163వ ర్యాంక్ రావడం జరిగిందని ప్రిన్సిపల్ డా. ఎస్. విద్యారాణి సంతోషం వ్యక్తం చేశారు. ఈ పరీక్షలో అర్హత సాధించడం ద్వారా జాతీయ స్థాయి విశ్వ విద్యాల యాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసేందుకు అర్హత పొందినట్లు తెలి పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. ఎస్. విద్యారాణి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ హయాంలో పాలమూరు విచ్ఛిన్నం

- తెలంగాణకు కాంగ్రెస్‌ను కంచుకోటగా మార్చుదాం
- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పలువురు బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌ను అన్ని విధాలా విచ్ఛిన్నం చేసిందని ఆయన చెప్పారు. అందుకే మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకోవడానికి 15 మంది మున్సిపల్ కౌన్సిలర్ల ఈ రోజు కాంగ్రెస్‌లో చేరారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం, మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయి కార్యకర్త నుంచి ఎంపి వరకు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చాలా చేరికలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో గ్రామ స్థాయి కార్యకర్త, గ్రామ అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పట్టణ స్థాయి అధ్యక్షుడు, మండలఅధ్యక్షుడు, జిల్లా స్థాయి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కష్టం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధ్యం అయిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీపైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం జరిగిందని, పార్టీలో చేరికలు ఉంటేనే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆయన చెప్పారు.గతంలో బిఆర్ఎస్ స్వార్థ రాజకీయాలకు పాల్పడిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే అని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాల పాలనలో బెదిరింపులకు అరాచకలకు భయపడి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా తొలగిపోయిందని ఎమ్మెల్యేగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేను ఉండడం, మున్సిపాలిటీలో వేరే పార్టీ వారు ఛైర్మన్ ఉండడం వల్ల అభివృద్ధి మందగించడం జరుగుతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గత నాలుగు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్‌లో ఎలాంటి అభివృద్ధికి అవకాశాలు లేకపోగా, ప్రజలకు వారు జవాబుదారీతనం ఉండడం చేత, భవిష్యత్తు మహబూబ్‌నగర్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ రోజు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ గూటికి రావడం శుభపరిణామం అని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మార్చుకుందామని ఆయన తెలిపారు. తెలంగాణ గడ్డ మీద బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలంటే సరైన వ్యూహాలు మనకు కూడా ఉండాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ సూచనలు, సలహాలు తూచ తప్పకుండా పాటించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్, టి.యాదయ్య, పుల్ల నీరజ, యాదగిరిగౌడ్, శ్రీదేవి, మోతిలాల్, షబ్బీర్ అహ్మద్, మోసిన్ షబానా, భాషా సుల్తాన, గంజి బాలేశ్వరి, వెంకట్రాములు, రజియాబేగం, అంజద్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సురెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- మదనపురం గురుకుల పాఠశాల,కళాశాల సందర్శన



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

**కొత్తకోట,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: గురుకుల** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని అలాగే అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురుకుల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.మంగళవారం మదనపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో విద్యార్థులకు భోజన వసతి,రికార్డులను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు.భోజనంనాణ్యవంతంగా ఉండాలని అదేవిధంగా కూరలు కూడా రుచికరంగా ఉండాలని ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపం

- విద్యార్థులకు అస్వస్థత
- పరామర్శించిన జెడ్పిఛైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** గద్వాల మండలం, రేకులపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిన్న 14 మంది విద్యార్థులు, మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థులకు వైద్యం అందించారు. రేకులపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో గమనించిన ఉపాధ్యాయుడు గద్వాల ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న విద్యార్థులు నీటి సంబంధిత కారణాలు, కడుపునొప్పి సమస్య వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లు వైద్యులు నిర్ధారించారు. మంచినీటి ట్యాంకును సక్రమంగా కడగటం లేదని గ్రామస్థులు అంటున్నారు. అంతేకాకుండా భోజన సమయంలో పాఠశాలలో శుచి, శుభ్రత లేదని విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత విద్యార్థుల దగ్గరికి వెళ్లి చిన్నారులను పరామర్శించారు. త్వరలో మీ పాఠశాలను సందర్శన చేస్తానని అక్కడి సమస్యలు ఏంటో తెలుసుకుంటానని విద్యార్థులకు హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత రెడ్డి బుధవారం (నేడు) పర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం నారాయణపేట, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు కోయ శ్రీహర్ష, నారాయణరెడ్డిలు, నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుండి నేరుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో సందర్భంగా కోస్గి పట్టణంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో శిలాఫలకాలు, స్టాళ్లను ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కలెక్టర్లు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి మాట్లాడే వేదిక,మహిళాసంఘాల సభ్యులు సమావేశం ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, రాహుల్‌శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** గతంలో మక్తల్‌కు డిగ్రీ కళాశాల మంజూరైన భవన అధికార పార్టీ నిర్లక్ష్యం కారణంగా భవనం వసతి చూపక పోవడంతో డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభం కాలేదని, దోస్త్ ద్వారా డిగ్రీ అడ్మిషన్లు పొందిన పాఠాలు వినేందుకుగాను విద్యార్థులు నారాయణపేట డిగ్రీ కళాశాలకు వెళ్లాల్సి ఉండేదని విద్యార్థుల అవస్థలు గమనించి మక్తల్ కాలేజీ గ్రౌండ్‌లో ఉన్న స్పోర్ట్స్ గదిలో డిగ్రీ కాలేజీని ప్రారంభించడం జరిగిందని, పక్క భవనంతో పాటు అన్ని మౌలిక వసతులతో పక్కా భవనం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, నాయకులు బోయ రవి కుమార్, కట్ట సురేష్‌కుమార్, నర్సింహారెడ్డి, నూరొద్దిన్, అబ్దుల్ రహమాన్, వల్ల ఆంజనేయులు, వాకిటి శ్యామ్ పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణ పోస్టర్లు విడుదల

**రాజాపూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ధ్వజ స్తంభ, విగ్రహ ప్రతిష్ట, శివపార్వతుల కళ్యాణానికి, గిరిధర్‌రెడ్డి కుటుంబాన్ని చొక్కంపేట గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగళవారం చొక్కంపేట గ్రామస్తులు హైదరాబాద్‌లోని గిరిధర్‌రెడ్డి కుటుంబాన్ని ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు చొక్కంపేట గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి సహిత, గణపతి, నవగ్రహ, నాగ, ధ్వజ ప్రతిష్ట, శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి చించోడ్ గిరిధర్‌రెడ్డి, జయమాలరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి,నిశితెడ్డిలను చొక్కంపేట గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు, పలువురు యువకులు, శివ స్వాములు ఆహ్వానించినట్లు వారు తెలిపారు.

## జములమ్మ దేవతను దర్శించుకున్న కర్ణాటక స్పెషల్ కమిషనర్

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం బాగాల్ కోటే జిల్లాకు చెందిన స్పెషల్ డిప్యూటీ కమిషనర్ దుర్గేశ్ క్షేత్ర దంపతులు మంగళవారం జములమ్మ దేవతను దర్శించుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కమిషనర్ దుర్గేశ్ ఇంటి దేవత అయిన జములమ్మ అవ్వను దర్శించుకుని జములమ్మ దేవతకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం జములమ్మ అవ్వను దర్శించుకున్న తర్వాత ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కమిషనర్ దుర్గేశ్ దంపతులతో పాటు శాంతప్ప, సిరిగిరి కృష్ణ, పాండు తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్.మోహన్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ పరీక్షల వివరాలు తెలియజేశారు. జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 10976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 12 గం.లవరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8.30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసి అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టికెట్‌లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు.పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్‌ను సంఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోత్రాగునీరు, మరుగుదొడ్లుఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్, రెవెన్యూ,పోలీస్ శాఖ, విద్యుత్, ఆర్టీసి, వైద్యం మున్సిపల్ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల వారికి చేయూతనిచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తా

- చేతి వృత్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



చేతివృత్తుల వారితో ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** చేతివృత్తుల వారికి చేయూతనిచ్చేందుకై అన్ని విధాల ముందుండి కృషి చేస్తానని, మీ చేతి నైపుణ్యంతో తయారయ్యే వస్తువులను పటిష్టంగా చేయండి వాటికి చక్కటి గుర్తింపు వచ్చే విధంగా నేను మీ వెంబడి ఉంటూ అన్ని విధాలా సహకరిస్తానంటూ చేతివృత్తుల వారికి మనోధైర్యాన్ని నింపారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని ఏఆర్ఎం మిని ఫంక్షన్ హాల్‌లో చేతివృత్తుల అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ ఆచారి అధ్యక్షతన నిర్వహించిన మండల వడ్రంగి చేతి వృత్తుల సంఘం వారి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీహరిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వడ్రంగి చేతివృత్తుల వారి డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్నప్పటికి అంతకు ముందు తన చిన్నతనం నుండి వడ్రంగి వృత్తుల వారి కష్టాలను చూస్తూనే ఉన్నానని వారు నిరంతరం శ్రమ జీవులుగా పని చేస్తున్నప్పటికి కుటుంబాలు కాని వారి పిల్లలు గాని విద్యాపరంగా ఆర్థిక పరంగా ఏనాడు లబ్ధిపొందిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అధ్యక్షులు సత్య నారాయణ ఆచారి మాట్లాడుతూ పొల్యూషన్ కారణంగా దుకాణాలను కిరాయి ఇచ్చేందుకై సంబంధిత యాజమాన్యాలు నిరాకరిస్తున్న సందర్భంలో తాముచాలా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఎమ్మెల్యేతో వాపోయారు. అలాగే తమ వృత్తిలో అన్ని కులాలు, మతాలు వర్గాల వారు కలిసి జీవిస్తున్నప్పటికి ఎలాంటి ఉపాధి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణేష్‌కుమార్, తాయప్ప, మండల వడ్రంగి చేతివృత్తుల సంఘం అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసచారి,ప్రధానకార్యదర్శి ఉజ్జల్లి మోనేష్‌చారి, వెంకటేష్,జుట్ల లక్ష్మణ్, బాల్‌రాజ్, గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, పి. విశ్వనాథ్, బ్రహ్మయ్య ఆచారి, సర్ఫరాజ్, టి.విజయ్ పాల్గొన్నారు.

## మల్దకల్‌లో మడివాల మాచిదేవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ వెనుక భాగంలో రజక కులస్తుల గురువైన మడివాల మాచిదేవ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలుమంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయని ఛైర్మన్ ప్రహల్లాదరావు తెలిపారు. మాచిదేవ స్వామి, ఈశ్వర, నంది, గణపతి దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం సహస్రాధిక (1037) విగ్రహాల ప్రతిష్టాపన ఆచార్యులురమేషాచార్యఆధ్వర్యంలో ఉదయం పతాకావిష్కరణ, గణపతిపూజ, పుణ్యావాచనము,గోపూజ, యాగశాల ప్రవేశము,అగ్ని ప్రతిష్టా హోమములు, జలాధివాసము, మంగళ హారతి, నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు దంపతులు పాల్గొని వారి ఆధ్వర్యం లో హోమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవోసత్యచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 21 బుధవారం ఉదయం సర్వతో భద్రమండపం, చతుర్లింగ మంటపం, గణపతి మండపం, సకల దేవతల దోష నివారణ హోమం, ధాన్యాదివాసం, పుష్యశయ్యాధివాసం జరుగుతాయని తెలిపారు. గురువారం ఉదయం 3.55 గంటలకుయంత్ర ప్రతిష్ట,విగ్రహప్రాణ ప్రతిష్టలు జరుగుతాయని, అనంతరం పూర్ణాహుతి బలిహరణం దర్పణం, కుంభ దర్శనం, తీర్థ ప్రసాదాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోనే మాచి దేవస్వామి విగ్రహ ప్రతిష్ట మొదటిదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, హాజరవుతారని మల్దకల్ గ్రామ రజక సంఘం నిర్వాహకులు తెలిపారు.

## జములమ్మ జాతరలో ట్రాఫిక్ సమస్య

- ఇబ్బందులో భక్తులు
- విచ్చలవిడిగా కల్తీ కల్లు విక్రయాలు
- అధిక ధరలకు టెంకాయల విక్రయాలు
- ఆకాశానికి అంటిన పూజాసామాగ్రి ధరలు





**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కోరిన కొర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు సుమారు లక్ష మందికి పైగా భక్తులు రాగా ఇక్కడ ట్రాఫిక్, పార్కింగ్, అధిక ధరలకు టెంకాయలు, పూజా సామగ్రి కల్తీ కల్లుతో, అలమ యంలో అసౌకర్యాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని భక్తులు ఆరోపించారు. నడిగడ్డలో ఏ ఇంట్లో ఏ శుభకార్యం చేసినా ముందుగా భక్తులు జములమ్మ అమ్మవారిని చేస్తే తమకు మంచి జరుగుతుందని ఇక్కడి ప్రజల నమ్మకం. ఇంతటి మహిమ కలిగిన అమ్మవారిని దర్శించుకునేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మంగళవారం మొక్కులు చెల్లించుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పుర పరిధి జమ్మిచేడులో జములమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం వందలాది వాహనాలు జాం కావడంతో భక్తులు, చిన్న పిల్లలు, వికలాంగులు ఇబ్బంది పడ్డారు. జాతర సందర్భంగా కలుషితమైన చికన్, మాంసం కాల్చి మందు బాబులకు ఇచ్చి వ్యాపారులు దోపిడిచేశారని భక్తులు ఆరోపించారు. అదే విధంగా టెంట్ హౌస్,సప్లైర్ సామాన్లు,ప్లాస్టిక్, పేపర్ ప్లేట్స్ గ్లాసులు అధిక రేట్లకు అమ్మిన ఆలయ అధికారులు ఎవరు కూడా పట్టించుకో లేదని భక్తులు ఆరోపించారు. కల్తీకల్లును కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులు అధిక ధరలకు అమ్ముకున్నారని భక్తులు ఆరోపించారు. తలనీలాలు ఒకరికి 10 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 100 రూపాయలు వసులు చేసినట్లు భక్తులు ఆరోపించారు. అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం రోజే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతర ప్రారంభం నేటి నుంచి జములమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 24 వరకు ఘనంగా నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని తన పుట్టినిల్లయిన గుర్రంగడ్డ నుంచి తీసుకొచ్చేందుకు మంగళవారం జమ్మిచేడు నుంచి ఎడ్లబండి బయలుదేరి తిరిగి మరుసటి రోజైన ఫిబ్రవరి 21న ఊరేగింపుగా మెట్టినిల్లు అయిన జమ్మిచెడుకి అమ్మవారిని సంప్రదాయ బద్ధంగా తీసుకువచ్చేందుకు గ్రామస్థులు బయలుదేరారు. ఊరేగింపులో కళాకారుల ప్రత్యేక విన్యాసాల ప్రదర్శనలు చేస్తూ కదులుతారు. ప్రతి ఏటా మాఘమాసం రోజులలో మాఘశుద్ధ పౌర్ణమి నుంచి ప్రతి మంగళ, శుక్రవారాల్లో భక్తులు అమ్మవారిని వేలాదిగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకుని ఆమెను కొలుస్తారు. దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా జములమ్మ ఆలయం, పరుశురామస్వామి ఆలయాలను పూలు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. జములమ్మ అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించామని ఆలయ ఈఓ పురేందర్ తెలిపారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ ప్రాంగణంలో 21 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రం చేయించాం. భక్తులకు వేసవి కాలంలో ఎండ నుండి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశామని ఈఓ పురేందర్ తెలిపారు.

## పివి జిజ్ఞాస విద్యార్థి లోకానికి మార్గదర్శకం కావాలి

నవోదయ విద్యార్థులతో పివి ప్రభాకర్‌రావు



పివికి నివాళులర్పిస్తున్న నవోదయ అధ్యాపక బృందం

**బిజినేపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** భారతరత్న మన మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావులో ఉన్నటువంటి జిజ్ఞాసను ప్రస్తుత విద్యార్థిలోకం యువత ఆదర్శంగా తీసుకున్నట్లయితే మనదేశం ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలిచే అవకాశం ఉందని ఆయన కుమారుడు పివి ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారతరత్న పురస్కారం లభించిన సందర్భంగా నవోదయ విద్యాలయ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బహుభాషా కోవిదుడు గొప్ప ఆర్థిక సంస్కరణ కర్త భారతరత్న పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాలయ సిబ్బంది పివి ప్రభాకర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పివి ప్రభాకర్‌రావు ప్రసంగిస్తూ పివి నరసింహారావు తన జీవన యానంలో ఎక్కడ రాజీ పడకుడా కఠోర శ్రమతో తనలో ఉన్నటువంటి జిజ్ఞాసను పట్టుదలను కృషిని తను చనిపోయే వరకు కొనసాగించారిన ఈ స్ఫూర్తిని ప్రస్తుత విద్యార్థిలోకం యువతరం కొంతైనా ఆదర్శంగా తీసుకున్నట్లయితే మన సమాజం అత్యంత ఉన్నతంగా మారే అవకాశం ఉందని అన్నారు. దేశంలో నవోదయ విద్యాలయాల రూపకర్త పివి నరసింహారావు అని ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది నవోదయ పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి ఆయన కారణభూతుడు కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. నవోదయ విద్యాలయాలు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సాటిలేని విద్యా సంస్థలుగా నిలవడంలో పివి నరసింహారావు కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఛైర్మన్ అనంత నర్సింహారెడ్డి, వట్టెం ఆలయ వ్యవస్థాపక సభ్యులు సందడిప్రతాపరెడ్డి, బండారు రాంప్రసాదరావు, వెల్దండ నరసింహారావు, ప్రాంతీయ కార్యదర్శి వేముల లక్ష్మణరావు, అధ్యక్షులు మనోహర్‌రావు, సహాయ కార్యదర్శి కెవిఅశోక్ తదితరులు పాల్గొన్నారు. వట్టెం దేవస్థానం వ్యవస్థాపక సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు

పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశం



వివరాలు వెల్లడిస్తున్న డీఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. మోహన్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ పరీక్ష వివరాలు తెలియజేశారు. జిల్లాలో 59 పరీక్ష కేంద్రాలలో 12866 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్దగట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్య అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్, రెవెన్యూ, పోలీస్‌శాఖ, విద్యుత్, ఆర్టీసి, వైద్యం, మున్సిపల్‌శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు శుభాకాంక్షలు



**అయిజ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండల తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తహసిల్దార్ జ్యోతిని మంగళవారం మండల రేషన్ డీలర్ల సంఘం తరపున శాలువా బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పెద్దశ్రీను, జోగులాంబ గద్వాల జిల్లా వైస్ ప్రెసి డెంట్ రాములు బుమ్‌పురం డీలర్ భీమన్న తదితరులు ఉన్నారు.